# పార్లమెంట్ ఎన్నికలకు పటిష్ట భద్రత




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికలకు రామగుండం కమిషనరేట్‌లోని రెండు జిల్లాలో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు.

16లో...

- స్వేచ్ఛ, శాంతియుతవాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 12, మే 2024 | 8 పేజీలు


# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



- పారదర్శకంగా నిర్వహిస్తాం
- పోలింగ్ స్టేషన్‌లలో ప్రత్యేక వసతులు
- ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఇంటింటికి ఓటరు స్లిప్పుల పంపిణీ
- ప్రతి పోలింగ్ బూత్‌లో రెండు బ్యాలెట్ యూనిట్ల ఏర్పాటు
- 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచారం నిషేధం
- 144 సెక్షన్ అమలు
- మద్యం షాపులు బంద్ చేయాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి బందోబస్తు
- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు
- సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్,ప్రభాతవార్త: 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి వెల్లడించారు. పోలింగ్ స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సర్వం సిద్ధం చేశామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమీషనర్ అభిషేక్ మోహంతితో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు.

2లో..

# ప్రచారానికి తెర ప్రలోభాలకు ఎర



- 20 రోజులు ప్రచారాలతో హోరెత్తించిన అభ్యర్థులు
- మూగబోయిన మైకులు, సమాలోచనలో అభ్యర్థులు
- ఓటర్లు ఎవరు ఎక్కడ సమాచారానికై ప్రయత్నాలు
- ఇతర ప్రాంతాలలో ఉన్నవారిని రప్పించడానికై ప్రయత్నాలు
- ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని అభ్యర్థుల ఎత్తుకు పై ఎత్తులు
- ఓటర్ల మచ్చిక కోసం తీవ్ర ప్రయత్నాలు
- రేపు ఎన్నికలు ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు

2లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : లోక్ సభ ఎన్నికలలో గత 20 రోజుల నుండి తీవ్రంగా ప్రచారాలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రచారాలు ముగిశాయి.



9లో...

## మోదీ లేకపోతే భారత్ మరో పాకిస్తాన్‌లా మారే ప్రమాదం ఉంది

- కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో ముస్లిం జనాభా 43 శాతం పెరిగింది
- హిందువుల జనాభా 8 శాతం తగ్గింది
- సౌత్ ఇండియన్ లను ఆఫ్రికన్లలాగా ఉంటామని పోల్చిన కాంగ్రెస్ నేత
- కేసీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదు?
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపేయండి
- కరీంనగర్ బైక్ ర్యాలీలో బండి సంజయ్

కరీంనగర్,ప్రభాతవార్త: భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల పాలనలో ముస్లిం జనాభా 43 శాతం పెరిగి, హిందువుల జనాభా 8 శాతం తగ్గిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వాఖ్యలు చేశారు.



2లో..

## సింగరేణి మనుగడ కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఆదమరిస్తే కాంగ్రెస్, బీజేపీలు ఖతం చేస్తాయి
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం కాకుండా సంస్థ మనుగడ కోసం, అస్థిత్వం కోసం ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కార్మిక వర్గాన్ని కోరారు.

## అమిత్‌షా చెప్పులు మోయడం తప్పా చేసిన అభివృద్ధి లేదు



2లో...

- గులాబీ వనంగా మారిన హుజురాబాద్
- బండి సంజయ్‌పై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు అత్యంత కీలకమైనవని, తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతును పార్లమెంట్‌లో వినిపించే దమ్మున్న నాయకుడు కావాలన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2194 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. వీటిలో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. 17 లక్షల 97 వేల మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషుల కంటే మహిళలు 40వేలు మంది అధికంగా ఉన్నారని వివరించారు. 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, వయోవృద్ధులు 13,200 మంది ఉన్నారని, వీరి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక వీల్ చైర్, వయోవృద్ధులు దివ్యాంగులను తీసుకెళ్లేందుకు ఒక ఆటోను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు 10,200 మంది ఉండగా, ఇందులో 8,815 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 86.5శాతం నమోదయిందని వివరించారు. ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్(ఈడీసీ) కింద నమోదు చేసుకున్న 6,800 మంది ఉద్యోగులు పోలింగ్ రోజున ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. ఎన్నికల్లో 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, నోటాతో కలుపుకొని ఒకటి ఎక్స్ట్రా ఉంటుందని, ఈ మేరకు ఒక్కొక్క పోలింగ్ స్టేషన్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడ ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా 21 ఎఫ్‌ఎస్‌టి, 14 ఎస్ఎస్టీ టీంలను ఏర్పాటు చేశామని చెప్పారు. సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 200 ఫిర్యాదులు వచ్చాయని, 144 ఫిర్యాదులను పరిష్కరించామని పేర్కొన్నారు. మొత్తం 215 రూట్లలో 216 మంది సెక్టార్ ఆఫీసర్లను నియమించామని, ఈవీఎంలను తీసుకెళ్లే వెహికల్స్‌కు జీపీఎస్ అనుసంధానం ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల వారు శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత పార్లమెంటు పరిధిలో ఉండరాదని స్పష్టం చేశారు. పోలీస్ కమిషనర్ ఆధ్వరనంయలో కోడ్ ఉల్లంఘనపై 16 కేసులు నమోదు చేశామని వివరించారు. దాదాపు 8 కోట్ల 87 లక్షల నగదును పట్టుకున్నామని, రెండు కోట్ల 11 లక్షల మద్యం, నాలుగు కోట్ల 87 లక్షల గంజాయిని సీజ్ చేశామని పేర్కొన్నారు. ఇంటింటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని, దాదాపు 97 శాతం ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. పోలింగ్ స్టేషన్‌లలో ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. కూలర్లు, షామియానా, త్రాగునీరు మెడికల్ టీము ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక క్యూలైన్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రచారం, సభలు, సమావేశాలు నిషేధమని స్పష్టం చేశారు. ఓటర్లు 12 రకాల ధ్రువీకరణపత్రాలతో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తామని, దీనికి ప్రజలంతా సహకరించాలని కోరారు. 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ పరిధిలో పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. 76 శాతం పోలింగ్ స్టేషన్‌లల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పార్లమెంట్ పరిధిలో 5500 బ్యాలెట్ యూనిట్స్, 2743 కంట్రోల్ యూనిట్స్, 3077 వివి ప్యాట్స్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మొత్తానికి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టరన తెలిపారు. ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కరీంనగర్, చొప్పదండికి సంబంధించి కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, మానకొండూరుకు సంబంధించి కరీంనగర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో ఉంటుందని తెలిపారు. మిగిలిన నియోజకవర్గాలకు సంబంధించి ఆయాచోట్లనే ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ఉంటుందని చెప్పారు.

**పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం**

**-2,500 మంది పోలీస్ సిబ్బంది వినియోగం -సీపీ అభిషేక్ మోహంతి**

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పోలీస్ కమీషనర్ అభిషేక్ మోమంతి పేర్కొన్నారు. పోలీస్ శాఖ తరపున చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. ఎన్నికల బందోబస్తుకు 2,500 మంది పోలీసులను వినియోగిస్తున్నామని చెప్పారు. 54 స్పెషల్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లకు పారా మిలటరీ సిబ్బందిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 1106 పోలింగ్ స్టేషన్‌లలో 106 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరిలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్పెషల్ ఫోర్సు, స్ట్రైకింగ్ ఫోర్సును సీఐ, డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆదివారం నుంచి సోమవారం రాత్రి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్లకు చేరేవరకు పోలీస్ శాఖ తరపున పకడ్బందీ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించామని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు తమ శాఖ తరపున అప్రమత్తంగా ఉంటామని, ఎక్కడ ఏ ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను భద్రత మధ్య స్ట్రాంగ్ రూములకు తరలిస్తామని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లక్ష్మణ్ కుమార్, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా చెప్పులు మోయడం తప్పా చేసిన అభివృద్ధి లేదు

**మొదటి పేజీ తరువాయి..**

కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, ఇటు తెలంగాణ రాష్ట్రం తరుపున యావత్తు భారతవాణి తరుపున 545 పార్లమెంట్ స్థానాలలో వినోద్‌కుమార్ ఉండాలని, కోరుకునే భారతీయులు కోకొల్లలని, ప్రస్తుత పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఆయనకు భాష పరిజ్ఞానం లేని వ్యక్తని, ఆయన కేవలం అమిత్‌షా చెప్పులు మోయడానికే.. పనికి వస్తాడని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్‌కుమార్‌పై సంచలన వ్యాఖ్యలు చేసారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి ఆశేశంగా తరలివచ్చిన వేలాది మంది ప్రజలు తరలిరావడంతో,.. హుజురాబాద్ పట్టణ పురవీదులు గులాబివనంగా మారిపోయాయి. ఈ కార్నర్ మీటింగ్‌లో కటిఆర్‌తో పాటు శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు. తరలివచ్చిన జనాన్ని చూసి, రెట్టింపు ఉత్సాహంతో.. కేటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు పదేళ్ల "నిజం" కేసిఆర్ పాలన కావాలా..? పదేళ్ల "విషం" బిజెపి పాలన కావాలా..? అబద్దాల పునాదులపై 150రోజుల కాంగ్రెస్ పాలన కావాలా..? ప్రజలే తేల్చుకోవాలని బిఆర్ఎస్ నేత తారక రామారావు ప్రజల చేతిలో నిర్ణయం పెట్టారు. ఐదేళ్ల పదవి కాలంలో కరీంనగర్ బిజెపి ఎంపి బండి సంజయ్ ఒక్కనాడైన పార్లమెంట్‌లో తెలంగాణ గురించి గానీ, కరీంనగర్ అభివృద్ధి గురించి కానీ, మాట్లాడిన పాపాన పోలేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు క్వింటాకు 500రూపాయల బోనస్, మహిళలకు 2500 రూపాయలు, రెండు లక్షల రుణమాఫీ చేసాడా..? అంటూ కేటిఆర్ ప్రజలను ప్రశ్నించడంతో.. ఒక్కసారిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనాలు నినాదాలు చేసారు. ప్రజలకు సుభిక్షమైన పరిపాలన రావాలంటే.. కేసిఆర్ బలపర్చిన కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కేటిఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. బిజెపి నాయకులు 2014 నుండి ఇప్పటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదన్నారు. ప్రపంచ బ్యాంకులలో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి ఇంటికి 15లక్షల రూపాయలు, ఏట రెండు కోట్ల ఉద్యోగాలు, రైతులకు ఆదాయం రెండంతలు చేస్తానని బిజెపి ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చి, ఈరోజు వరకు పంగనామాలు పెట్టిందని కేటిఆర్ తీవ్రంగా దుయ్యబట్టారు. భారత ప్రధానిగా మోడి అధికారం చేపట్టినాక, నిత్యవసర వస్తువులు నూనె, పప్పు, ఉప్పు, చింతపండు, పెట్రోల్, డిజీల్ ఎంత శాతం పెంచారో..? ప్రజలకు సమాధానం చెప్పాలని కేటిఆర్ డిమాండ్ చేసారు. రాష్టంలో, బిజెపి కాంగ్రెస్ చీకటి ఒప్పందాలు కూదుర్చుకున్నాయని ఆయన ఆరోపించారు. అధికారం చేపట్టి 5-6 మాసాలు కావస్తున్న రైతు భరోసా, రైతు రుణమాఫీ, బోనస్, రెండు లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, మహిళలకు స్కూటీలు, మహిళలకు 2500 రూపాయలు, వృద్దులకు 4వేల పెన్ షన్ గాలిలో దీపాలైనాయని కేటిఆర్ ఎద్దేవ చేసారు. రాష్టంలో బిఆర్ఎస్‌కు 10-12 పార్లమెంట్ సీట్లు వస్తున్నాయని, ఆరు నెలల్లో కేసిఆర్ రాష్ట్ర రాజకీయాలను తిరిగి శాసిస్తారని, బిఆర్ఎస్ నేత కేటిఆర్ అన్నారు. ఈ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి, అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మున్సిపల్ చైర్మన్లు గెంది రాధిక శ్రీనివాస్, తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే సతీమణి శాలినిరెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నేతలు సత్యానారయణరావు, సత్యానారయణరావు, పి మనోహర్‌రావు, సంపత్, రమేష్‌లతో పాటు 25వేల మందికిపైగా బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రచారానికి తెర ప్రలోభాలకు ఎర

**మొదటి పేజీ తరువాయి..**

ఈ నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకర్గంలో కాంగ్రెస్, బిజెపి. బిఆర్ఎస్ పార్టీల మద్య తీవ్ర పోటి నేల కోనగా గెలుపై ఎవరి దీమ వారే వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అందులో నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్,బాల్‌కొండ, బోదన్, కోరుట్ల, జగిత్యాల నియోజక వర్గాలు ఉన్నాయి. నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, బిజెపి అభ్యర్థిగా ధర్మపురి ఆరవింద్, బిఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్దన్ పోటిచేస్తున్నారు. కాగా ఆయా ప్రదాన పార్టీలు అభ్యర్థుల పేర్లు ప్రకటించిన మరు నాటి నుండే ప్రచారాలు ప్రారంభించారు. ఈ ప్రచారాలలో ఎవరికి వారే ఒకరిపై ఒకరు ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటూ ఉదయం సాయంత్రం, రాత్రి వరకు ప్రచారాలు నిర్వహించారు. ఎండా కాలం కావడం చేత ఎండ తీవ్రత 46 నుండి 48 .1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రచారాలకు జంకుతూ. ఉదయం 6 గంటల నుండి మొదలు కోని 11 గంటల వరకు , సాయంత్రం 6 గంటల నుండి మొదలు కోని రాత్రి 8 గంటల వరకు ప్రచారాలు నిర్వహించారు.. కాగా అభ్యర్థుల ప్రచారాలకు సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి అమిత్ షా, భహిరంగ సభలు ఏర్పాటు చేయగా వేయిలలో ప్రజలు మిటింగ్‌లకు వచ్చారు.మాజీ సీఎం కేసిఆర్ బస్సు యాత్ర చేపట్టి కార్నర్ మిటింగ్ ఏర్పాటు చేసి ప్రసంగిస్తున్నారు. చుట్టు పక్కల రాష్టలలో ఉద్యోగాలు చేస్తున్న వారు, చదువుతున్న వారిని, కూలీ పనులు చేస్తున్న వారిని ప్రదాన పార్టీల అభ్యర్థులు ఆ రోజు వేతనం, బస్సు చార్జీలు ఇస్తామని రప్పించుకుంటున్నట్లు సమాచారం, అంతే కాకుండా పట్టణాలలో , గ్రామాలలో ఇంటింటికి తీరుగుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తు ఓట్లు రాబట్టు కోవడానికి ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకరికంటే ఒకరు ముందు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఒక్క రోజులో ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి మద్యంతోపాటు అనేక ప్రలోభాలు కల్పించగా ఆఖరుకు ఓటర్లు ఎవరికి ఓటు వేస్తారోనని అభ్యర్థులు తర్జిన భర్జన పడుతున్నారు.

# సింగరేణి మనుగడ కోసం బిఆర్ఎస్‌ను గెలిపించాలి

**మొదటి పేజీ తరువాయి..**

సింగరేణి సంస్థను స్వరాష్ట్రం సాధించుకున్న తరువాత స్వరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యమ నేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి కార్మికుల సమస్యలపై కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలతో కోల్‌బెల్ట్‌కు సంబంధించిన కార్మిక నాయకులతో చర్చించి, ప్రధానమైన 20 సమస్యలను పరిష్కరించారని వారు తెలిపారు. ఇందులో ప్రముఖంగా ఆ నాడు రాష్ట్ర సాధన కోసం సుదీర్ఘ కాలం 35 రోజుల పాటు సమ్మె చేసిన కార్మికులకు జీత భత్యాలు చెల్లించడం, సింగరేణి కార్మికులకు, ఉద్యోగులందరికీ తెలంగాణ ప్రత్యేక ఇంక్రిమెంట్ కల్పించడం, సింగరేణి లాభాల వాటాను 18 శాతం నుంచి 32శాతంకు తీసుకు రావడం సొంత ఇల్లు లేని కార్మికులు ఇల్లు నిర్మించుకుంటే పది లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ఇవ్వడం, అప్పటి వరకు ఆగిపోయిన వారసత్వ ఉద్యోగాలను పునర్ ప్రారంభించి, మెడికల్ ఇన్‌వాలిడేషన్ ద్వారా వారసత్వ ఉద్యోగాలను పునర్ ప్రారంభించడం, అందులో మహిళా కార్మికులకు కూడా అవకాశాలు కల్పించడం, ఈ మేరకు 15వేల మంది నూతనంగా ఉద్యోగాలు పొందడం, రాష్ట్ర సాధనకు ముందు పది సంవత్సరాలురాష్టంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి దాదాపు 25వేల మంది కార్మికులను గోల్డెన్ హ్యాండ్ షేక్ ద్వారా 25వేల మందిని తొలగించారని, అలాంటి వారికి పునరావాసం కోసం అనేక చర్యలు చేసినట్లు వారు తెలిపారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయించాలని, అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసి కేంద్రానికి పంపిస్తే ఇప్పటి వరకు బిజెపి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు జీవో 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర సమస్యలన్నింటినితోపాటు కార్మికుల తల్లిదండ్రులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించడానికి ఇంకా సర్వీస్‌లో ఉన్న కార్మికులకు అనేక సౌకర్యవంతమైన ఒప్పందాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కాలంలో తాము కార్మికులకు అంచెలంచెలుగా కోల్ ఇండియా స్థాయిలో సైతం లేని సౌకర్యాలను ప్రత్యేక్షంగా, పరోక్షంగా కార్మికులకు లాభమయ్యే పద్ధతిలో అనేక అగ్రిమెంట్లు చేశామని వారు తెలిపారు. ఈ రోజు సింగరేణి సంస్థను కార్మికులు ఆదమరిచి ఉంటే కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలు సింగరేణిని ప్రైవేట్ పరం చేయడానికి కుట్రలు పన్నాయని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థ ప్రైవేట్ పరం కాకుండా ఉండాలంటే ఈ పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు అనివార్యమని, కార్మికులందరూ గ్రహించాలని వారు తెలిపారు.

**సింగరేణి కార్మికునిగా నా ప్రస్థానం... కొప్పుల ఈశ్వర్**

సింగరేణి కార్మికునిగా ఒక బదిలీ వర్కర్ స్థాయి నుంచి కంపెనీలో అనేక పనులు చేస్తూ ఒక సైకిల్ మీద వెళ్లిన కార్మికునిగా తన ప్రస్థానం ఉందని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. సింగరేణి కుటుంబం నుంచి వచ్చిన తాను తన కుటుంబ పోషణకై చిన్న వయస్సునుంచే ఉద్యోగం చేయాల్సి వచ్చిందని, అనేక కష్టాలు పడ్డట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే కార్మికులపై జరుగుతున్న ఒత్తిడి, కార్మికుల శ్రమదోపిడీ, కార్మికుల ఆజమాయిషీ, పెత్తందారి విధానాన్ని సహకరించలేక కమ్యూనిస్ట్ భావాజాలం ఉన్న తాను విప్లవకర కార్మిక సంఘాలతో తాను మమేకమై తాను అనేక పోరాటాలకు నాయకత్వం వహించానని, వాటి ఫలితంగా అనేక సందర్భాల్లో యాజమాన్యాలు, పోలీసులు కుట్రలు, కుతంత్రాలతో తన లాంటి ఎంతో మంది కార్మికులపై నల్ల చట్టాలు ప్రయోగించి, అక్రమ కేసులు పెట్టి జైలు జీవితం అనుభవించిన చరిత్ర నాదని తెలిపారు. ఒకనాడు సింగరేణిలో కోల్ ఫిల్లర్ కార్మికుల సమస్యల గురించి సమ్మె జరిగితే ఆ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ఒక షికాస ఆర్గనైజర్‌ను గోదావరిఖని డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో ఎన్‌కౌంటర్ చేసి, ఆ ఎన్‌కౌంటర్ కేసులో తనను కూడా అక్రమంగా తనపై కూడా కేసు నమోదు చేసి, మూడు నెలల పది రోజులు బెయిల్ రాకుండా జైలుకు పంపించిన ఉధంతాన్ని ఆయన వివరించారు. ఈ రోజు కార్మికులుఓట్లను అడిగే నాయకులకు సింగరేణి కార్మికుల చరిత్ర, కష్టాలు, కనీస అవగాహన ఉండాలని ఆయన అన్నారు. 9వ గనిలో గ్యాస్ లీకైన సందర్భంగా ఒక అధికారితో సహా 9 మంది కార్మికులు ప్రాణాలు వదిలి పెట్టారని, సింగరేణి బొగ్గు గనులకు పేలుడు పదార్థాలు తీసుకుపోతున్న లారీ ప్రమాదవశాత్తు పేలితే 11 మంది కార్మికులు తూనా తునకలయ్యారని, 7బి గనిలో 17 మంది కార్మికులు నీట మునిగి జల సమాధి అయితే అప్పుడు ఆ సంఘటనకు స్పందించిన వచ్చిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కార్మికులకు రక్షణ కల్పించాలని నిలదీసి అడిగినందుకు తనలాంటి అనేక మంది ఉద్యమకారులపై అక్రమ కేసు పెట్టి, జైలుకు పంపారని ఆయన తెలిపారు. 8ఎ బొగ్గు గనిలో బొగ్గు పొర కూలి 11 మంది కార్మికులు చనిపోయిన ఉధంతంలో కార్మికులకు రక్షణ కల్పించాలని తాను ఉద్యమం చేశానని ఆయన తెలిపారు. 8వ గని బిజి ప్యానల్‌లో సత్యనారాయణ అనే బిజి ఆపరేటర్ కనీస బొక్క కూడా రాకుండా ఆయన శవం పోయిందని సింగరేణి కార్మికుల చరిత్రను స్వయంగా ఉండి చూసిన వారి కష్టాల్లో పాల్పంచుకున్న ఉద్యమ నాయకుడిగా తనకు అనుభవం ఉందని, కార్మిక వర్గం ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. తనకు ప్రత్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఒక కార్పొరేట్ సంస్థ అధిపతి అని, కార్పొరేట్ సంస్థ అధిపతికి కార్మికుల కష్టాలు వినే అవసరం ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు.

**రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్...** ఐదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనేక అబద్దాలు ఆడి రైతాంగాన్ని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ఇప్పటి వరకు నయా పైసా కూడా రుణ మాఫీ చేయలేకపోయిందని తెలిపారు. నిరుద్యోగులకు 4వేల భృతి కల్పిస్తామని మరోసారి మోసం చేసిందని, అలాగే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపి వారిని మోసం చేసిందని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 రూపాయలను ఇస్తామన్నారని, వృద్ధులకు 2 నుంచి4వేల రూపాయల పెన్షన్ ఇస్తామని వాగ్దానాలు చేశారని, అలాగే కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతోపాటు అదనంగా తులం బంగారం ఇస్తామన్న వాగ్దానం మర్చిపోయిందని, వాస్తవిక పరిపాలనలో అమలుకు సాధ్యం కానీ అనేక అబద్ధాలు చెప్పి, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మళ్లీ ఓట్లు అడగటం సిగ్గుచేటని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, మాదాసు రామ్మూర్తి, బి.రాజిరెడ్డి తదితరులున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

-- డిఎస్‌పి నాగేంద్ర చారి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



ఎన్నికల కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి అఖిల్ మహాజన్ తెలిపారు. మండలంలోని కొదరుపాక, నీలోజిపల్లి, విలాసాగర్, బోయినిపల్లి గ్రామంలో డిఎస్‌పి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగవలసిన అవసరం ఉందని, ప్రతి పౌరుడు తన యొక్క ఓటును స్వేచ్ఛగా వినియోగించేలా చూడాలని, ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడినా, అమాయక ప్రజలను బెదిరించినా చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తన ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలను పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాత్రివేళల్లో కూడా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి నాగేంద్ర చారి, సిఐ శ్రీనివాస్, ఎస్‌ఐ పృథ్వీందర్ గౌడ్, బోయినిపల్లి పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో నర్మద పుష్కర జలాలతో అభిషేకం

- భక్తులకు నర్మద జలాల పంపిణీ



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో మధ్యప్రదేశ్‌లోని ఏక లింగేశ్వర ఆలయం సమీపంలోని నర్మదా పుష్కర నది జలాలను తీసుకుని వచ్చి జ్ఞాన సరస్వతి మాతకు వేద పండితులు అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అమ్మవారి అభిషేకంలో పాలు పంచుకని అమ్మరి కృపకు పాత్రులు అయినారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహ చలం జగన్‌మోహన్‌స్వామి ,శ్రీ బాష్యం నవీన్‌కుమార్‌లు జ్యోతిర్లింగాలను దర్శనం చేసుకుని పవిత్రమైన నర్మదా పుష్కరనది జలాలను తీసుకుని వచ్చి అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారి అభిషేకాలలో పాలు పంచుకుని అమ్మవారి కృపకు పాత్రులైనారు. అనంతరం అతి ప్రాచీనమైన ప్రశస్థి కలిగిన శివకేశవ ఆలయంలో కూడా నర్మదా నది పుష్కర నది జలాలతో శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు జనగామ రాఘవాచార్యులు, శ్రీబాష్యం నవీన్ కుమార్‌లు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి ఆలయంలో అభిషేకం నిర్వహించిన పవిత్రమైన పుష్కర నది జలాలకు భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు అందజేసి ఆశీర్వచనాలను అందజేశారు.

## ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్




**చిగురుమామిడి, ప్రభాతవార్త** ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున చిగురుమామిడి మండల పరిధిలోని పదిహేడు గ్రామాలకు చెందిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై బండి రాజేష్ శనివారం రోజున విలేకరుల ప్రత్యేక సమావేశంలో కోరారు. వీరు మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికల దృష్ట్యా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు సహకరించి, ఎన్నికల నిబంధనలు పాటించాలని అన్నారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద జనం గుమ్మికూడి ఉండరాదని, ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో గ్రామాల్లో గుంపులు గుంపులుగా తిరగరాదని, నిబంధనలు ఎవరు అతిక్రమించినా చటక్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో మద్యం, డబ్బులు పంపిణీ చేపడితే, పట్టుబడిన వారిపై చర్యలు తప్పవన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు వెళ్ళే క్రమంలో సెల్‌ఫోన్‌లు వెంట తీసుకుపోకూడదని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు పోస్టు చేయరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించి విజయవంతం చేయుటకు కృషి చేయాలని ఎస్సై కోరారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై బండి రాజేష్ చిగురుమామిడి మండల ప్రజలను కోరుతున్నారు.

## ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమం

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి, వాకర్స్ క్లబ్ వారి సమక్షంలో ఓటరు అవగాహన సదస్సు కర పత్రాలను వాకర్స్‌గ్రౌండ్‌లో పంపిణి చేశారు. చొప్పదండి లయన్స్ క్లబ్ ఉపాధ్యాక్షులు సామాజిక కార్యకర్త లయన్ గొల్లపల్లి నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని డబ్బులకు ఆశపడకుండా నిజాయితి గల అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో ఓటు వేస్తున్న 65% ప్రజలు ప్రజా ప్రతినిదులను ఎన్నుకుని దేశ భవిష్యత్తును నిర్ణయిస్తున్నారని అన్నారు. ఓటు వెయ్యని 35% ఓటర్లు తమ హక్కుని వినియోగించకుండా ప్రజాస్వామ్య పద్ధతిని నిర్లక్ష్యం చేస్తున్నారు. దానివల్ల సరియైన నాయకుడిని ఎన్నుకోలేని పరిస్థితి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ప్రాంత పరిదిలో ఉన్న ఓటర్లలో 100% ఓటు వేపించి ప్రజాస్వామ్యం వ్యవస్థని పటిష్టం చేయాలని లయన్స్‌క్లబ్, వాకర్స్ క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి కార్యదర్శి దూస రాము, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ కొల్లూరి జితేందర్, తొడుపునూరి లక్ష్మయ్య, సభ్యులు, వల్లాల జగన్, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు చీకట్ల కుమార్, వకర్స్ సభ్యులు సామల రాజన్న, మొలుమురి రమేష్, రాజేశం, సూర ఆనందం, కాసం శ్రీనివాస్, కెల్లెటి మల్లేశం, ఎలిగేటి సురేష్ నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజల్లో ధైర్యం నింపేందుకే ఫ్లాగ్ మార్చ్

- డీఎస్పీ నాగేంద్ర చారి



**చందుర్తి, ప్రభాతవార్త.** శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం కోసం పోలీసు బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు వేములవాడ డీఎసీప నాగేంద్ర చారి అన్నారు. చందుర్తి మండలం మల్యాల, చందుర్తి గ్రామాల్లో శనివారం పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఇందుకు పోలీసులు సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చందుర్తిలో గడ్డి వాముల దగ్ధం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన కోన మల్లయ్య అనే రైతుకు చెందిన గడ్డి వాములు శనివారం దగ్ధం అయ్యాయి. గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలం వద్ద పశు గ్రాసం కోసం గడ్డివాములను ఏర్పాటు చేసుకోగా, మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన పోతరాజు భూమవ్వ అనే మహిళ శనివారం గడ్డివాములకు నిప్పంటించిందనని బాధిత రైతు తెలిపారు. పశుగ్రాసం విలువ 20వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. రైతు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తామని అన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ బీరప్ప, మహంకాళి ఉత్సవ వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలో కురుమ, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2 గురువారం రోజున పోచమ్మ బోనాలతో ప్రారంభమైన శ్రీ బీరప్ప, మహంకాళి ఉత్సవ వేడుకలు 9 రోజుల పాటు జరిగిన ఉత్సవ వేడుకలు గారడీ వేశాలతో శుక్రవారం రోజుతో శ్రీ బీరప్ప, మహంకాళి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవ వేడుకలలో భాగంగా అత్యంత ఘట్టమైన బావ బావ మరుదుల విందును పురస్కరించుకోని " సంబ " వంశస్థులైన 18 మంది బావలు వారి బావ మరుదులకు ఘనంగా విందు ఏర్పాటు చేసి శనివారం సాయంత్రం తమ తమ ఇళ్ళల్లోకి వెళ్ళడంతో శ్రీ బీరప్ప, మహంకాళి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కురుమ, యాదవ సంఘం సభ్యులు మట్లాడుతూ... ఉత్సవ వేడుకలు ప్రశాంతంగా, ఘనంగా జరగడానికి సహకరించిన సమస్త కురుమ, గొల్ల, యాదవ కులస్థులకు, సంఘం కార్యవర్గానికి, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం విందు ఏర్పాటు చేసిన " సాంబ " వంశ బావలకు కృతజ్ఞతలు తెలుపుతూ... జై సాంబ... జై కురుమ... జై యాదవ... అని నినాదాలు చేస్తూ సంతోషంగా కురుమ, యాదవులు తమ ఇళ్ళల్లోకి తరలివెళ్ళారు.

## ఘనంగా గురప్ప జాతర

నడిగూడెం,మే11, ప్రభాతవార్త :

మండలంలోని రామాపురం గ్రామంలో గురప్ప దేవాలయంలో విగ్రహాలను ప్రతిష్టించి 16 రోజులు పూర్తి అయిన సందర్భంగా శనివారం ఆలయం వద్ద జాతర నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు, జాతరలో పాల్గొన్నారు. మహిళలు, బోనాలతో ఊరేగింపుగా గుడి వద్దకు చేరుకుని మొక్కులను సమర్పించారు. కోరిన కోరికలు తీరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని ప్రార్థించారు. ప్రత్యేక పూజలను చేపట్టారు. స్వామి వారికి మొక్కులను సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.



# రైతుల డిమాండ్ మేరకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలి






**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వ్యవసాయ రైతుల డిమాండ్ మేరకు డీలర్లు విత్తనాలు,ఎరువులు,క్రిమి సంహారక మందులు సకాలంలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.శనివారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో 2024 వానాకాలం సీజన్‌లో విత్తనాలు,ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులను సమయానికి ముందే రెన్యూవల్ చేయించాలని అన్నారు.డీలర్ల దుకానాలలో ఆదికృత లైసెన్సులు లేకుండా వ్యాపారం కొనసాగించరాదని,సమయానికి ముందే రెన్యూవల్ చేయించాలని అన్నారు.ఈ పాస్‌ద్వారానే అమ్మకాలు సాగించాలని అన్నారు.ఆన్‌లైన్ ఫిజికల్ స్టాక్‌లలో వ్యత్యాసం ఉండకూడదని తెలిపారు. విత్తనాలు, ఎరువులు,క్రిమి సంహాకర మందులు స్టాక్ బోర్డులు విడివిడిగా ఏర్పాటు చేసి నమోదు చేయాలని అన్నారు.స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని,స్టాక్ బోర్డును ఏ రోజు కారోజు క్రయ విక్రయాలు నమోదు చేయాలని తెలిపారు.ఎరువులు రైతులకు విక్రయించే సమయంలో తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని తెలిపారు.ఆయా రసీదు పంట రకం,లాబ్ నెంబర్, విత్తన పరీక్ష తేది కాలం చెల్లిన తేది వంటి వివరాలను నమోదు చేయాలని అన్నారు.ఆలాగే రసీదు పైన రైతు పేరు,చిరునామా,సెల్ నెంబర్ తదితర వివరాలు రాయాలని అన్నారు.వ్యవసాయ అధికారులు వారి పరిదిలోని డీలర్ల దుకాణాలను విధిగా తనిఖీలు చేయాలని,స్టాక్‌లు పరిశీలించాలని తెలిపారు.ఈనెల 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ,వారి కుటుంబ సభ్యులు ఓటు వేయాలని అన్నారు.ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.జిల్లా వ్యవసాయ అదికారిణి వాణి మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు,క్రిమి సంహారక మందులు డిమాండ్ మేరకు అందుబాటులో ఉంచాలని,ఇందెంటు ప్రాకారం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు సహాయ సంచాలకులు కల్పన,మార్కెట్ అధికారి,డీలర్లు పాల్గొన్నారు.

## పోలింగ్ రోజు మే 13న వేతనంతో కూడిన సెలవు

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, వాణిజ్య సంస్థలు, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, ఈ సందర్భంగా అందరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## రెండు కోట్ల 12లక్షలకు పైగా నగదు జప్తు

**- రెండు కోట్ల 5లక్షలకు పైగా విడుదల**


**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు రెండు కోట్ల 12లక్షల 23వేల 742 రూపాయలను జప్తు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 2 కోట్ల 5లక్షల 72వేల 242 రూపాయలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 6లక్షల 51వేల500 రూపాయలు విడుదల చేయలేదని ఆయన పేర్కొన్నారు.

# పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్‌లాల్‌తో కలిసి ఆన్‌లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో 840 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక యూత్ పోలింగ్ కేంద్రం, ఒక దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్‌పరిధిలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని అన్నారు. అనంతరం పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో ఉన్న ధర్మపురి అసెంబ్లీ సెగ్మెర్‌కు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి.సంతోష్ పోలింగ్ బృందాలను, మైక్రో అబ్జర్వర్లను ఆన్‌లైన్ ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావిష్ గుప్తా ఆధ్వర్యంలో కేటాయించారు. ఈ ర్యాండమైజేషన్‌లో రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, డిఈవో మాధవి, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, డిటి ప్రవీణ్, ఈడిఎం కవిత, ఎన్ఐసి సిబ్బంది అజీమ్ తదితరులున్నారు.



## ఇల్లంతకుంటలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**ఇల్లంతకుంట, మే 11, ప్రభాతవార్త :** ఇల్లంతకుంట మండలంలో 13వ తేదీన జరగనున్న కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల కార్యక్రమాలు పూర్తి చేసినట్టు మండల రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇల్లంతకుంట మండలంలో 58 బూత్‌లు ఉన్నట్టు అధికారులు తెలిపారు. దీనికిగాను 232 పిఓ ఎపిఓ ఓపిఓలను నియమించినట్టు తెలిపారు. అదేవిధంగా బిఎల్వోలు ఆయా పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని వారి వారి గ్రామాలలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ చిట్టీలు ఓటర్లకు అందజేశారని అధికారులు తెలిపారు. ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ శరణ్యారాజ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఒక ఆశా కార్యకర్తను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆమె వద్ద మెడికల్ కిట్టుతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటు లో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా 108 వాహనం కూడా మండలం లో అందుబాటులో ఉండే విధంగా చూస్తామని తెలిపారు. మెడికల్ సిబ్బంది 5 గురిని సెక్టోరల్ అధికారులు గా నియమింప బడ్డారని తెలిపారు.




## పట్ట పగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు



**- అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండల కేంద్రంలోని సిద్ధిపేట, కామారెడ్డి ప్రధాన రహదారి డివైడర్‌పై ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు పట్ట పగలు కూడా వెలుగుతున్నాయి. ముస్తాబాద్‌లోని శ్రీ మంగళగడ్డ వీరాంజనేయ స్వామి దేవాలయం నుంచి నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్‌వి విగ్రహం వరకు విద్యుత్ దీపాలు సమయ పాలన లేకుండా పట్ట పగలు సైతం వెలుగుతూ కనిపిస్తున్నాయి. గతంలో కూడా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ దీనిపై అధికారుల దృష్టికి కొందరు తీసుకుపోగా, అయినప్పటికీ ఇదే పరిస్థితి కనిపించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్నికల నేపథ్యంలో మద్యం షాపులు సీజ్



**చందుర్తి, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని చందుర్తి మండలంలో మద్యం దుకాణాలను (వైన్స్)లను ఎక్సైజ్ అధికారులు శనివారం సీజ్ చేశారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం ఐదు గంటలకు వేములవాడ ఎక్సైజ్ ఎస్ఐ రవి రెడ్డి ఆధ్వర్యంలో వైన్స్‌లను సీజ్ చేశారు. 13వ తేదీ సాయంత్రం 6గంటలకు తిరిగి వైన్స్‌లను తెరవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యం మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా టెక్ టాంగో థీ స్పిరిట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈవెంట్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో టెక్ టాంగో థీ స్పిరిట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈవెంట్ శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ నవత జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఎతో ప్రతిభ కనబరిచి వివిధ ఎంఎన్‌సి కంపెనీలలో ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిసారిగా నూతన కోర్సులు ప్రవేశ పెట్టి మారుమూల ప్రాంత విద్యార్థుల కోసం కళాశాల యాజమాన్యం చాలా కృషి చేసిందని, దీని వలన విద్యార్థులు వివిధ నైపుణ్యాలు కలిగి ఉన్నత స్థాయిలో ఉండటం అభినందనీయమని అన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి బూర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్‌లో అవకాశాలకు తగ్గట్లుగా నైపుణ్యం పెపొందించుకోవాలని, జీవితంలో స్థిరపడాలంటే ఒకే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, తల్లి దండ్రులను గౌరవిస్తూ ఉపాధ్యాయుల యొక్క సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాస్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి బూర్ల శ్రీనివాస్, ఎఓ పవన్, సిఎస్‌సి డిపార్ట్‌మెంట్ రమేష్, పద్మ, వంశీ, షబానా బేగం, శ్రీధర్, శశికాంత్, సవిత, రేణుక, కిషోర్, హిమబిందు, స్వాతి, రాకేష్, నవ్య, ఫాతిమా, భూంలింగం, తిరుమల, చంద్రమౌళి, భువన తదితరులున్నారు.



# మోదీ లేకపోతే భారత్ మరో పాకిస్తాన్‌లా మారే ప్రమాదం ఉంది

మొదటి పేజీ తరువాయి...

అలాంటి దేశద్రోహిని ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ లేని భారత్ దేశాన్ని ఊహించుకోలేమన్నారు.. మోదీ మళ్లీ ప్రధాని కాకుంటే భారత్ మరో పాకిస్తాన్‌లా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మైనారిటీ సంతుష్టీకరణ విధానాల వల్ల 1950 నుండి 2015 వవరకు భారత్‌లో హిందువుల జనాభా 8 శాతం తగ్గితే.. ముస్లిం జనాభా ఏకంగా 43 శాతం పెరిగిదని మండిపడ్డారు. కొన్ని ఇస్లామిక్ సంస్థలు భారత్‌ను మరో ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు చేస్తున్న కుట్రలో భాగమే ముస్లిం జనాభా పెరుగుదల అని తెలిపారు. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే.. వాళ్లంతా హమ్ చార్... హమారే చాలీస్(మేం నలుగురం.. 40 మందిని కంటాం) అనే విధానానికి ఓటేస్తారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఆఖరి రోజైన శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్‌కు మద్దతుగా వేలాది మంది యువత మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది యువత స్వచ్ఛందంగా తరలివచ్చి మోదీ మోదీ అంటూ నినదిస్తూ కరీంనగర్ పద్మ నగర్ బైపాస్ వద్ద నుండి రాంనగర్, గీతాభవన్, ప్రతిమ చౌరస్తా, కలెక్టరేట్, భగత్ నగర్, అంబేద్కర్ స్టేడియం, కట్టరాంపూర్, కోతిరాంపూర్, కమాన్ చౌరస్తా, టవర్ సర్కిల్ మీదుగా కోర్టు చౌరస్తా వరకు మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. వేలాది బైక్ ర్యాలీలతో కరీంనగరమంతా కాషాయ సంద్రమైంది. ఈ సందర్భంగా రాంనగర్ వద్ద బండి సంజయ్ ప్రసంగిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్ని పార్టీలు ఎంత ప్రచారం చేసినా ప్రజలంతా కోరుకునేది ఒక్కటే.. మోదీ మళ్లీ ప్రధాని కావాలి.. బండి సంజయ్ మళ్లీ ఎంపీ కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.. నేనెవరో మీకు తెలుసు.. మీకోసం టవర్ సర్కిల్, రాంనగర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా, బస్టాండ్ సహా గల్లీగల్లీలో కొట్లాడిన వ్యక్తినని అన్నారు.. ధర్మానికి ఆపదొస్తే, హిందూ సమాజానికి విఘాతం కలిగిస్తే అడ్డుకుని నేను, రాజాసింగ్ పోరాడినమని చెప్పారు.. పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నడైనా ప్రజలను కలిశారా..? ఎన్నడైనా కరీంనగర్ ప్రజల పక్షాన పోరాటాలు చేశారా..? కనీసం కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచారా? అని ప్రశ్నించారు.. ప్రజలకు కష్టాలొస్తే అర్ధరాత్రి కూడా పోయి అండగా నిలిచిన, కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన, ఇండియా గెలిస్తే పాకిస్తాన్ జెండాలతో తిరుగుతుంటే ఆందోళన చేశామన్నారు.. మీకోసం జైలుకు పోయిన.. రైతులకు అండగా నిలిచిన అని తెలిపారు.. ఆర్టీసీ కార్మికుల కోసం కొట్లాడిన, ఉద్యోగుల కోసం జైలుకు పోయిన, నిరుద్యోగుల కోసం జైలుకు పోయిన అని అన్నారు.. ఇన్ని ఉద్యమాలు చేస్తూనే నన్ను గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి రూ.12వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చిన అని తెలిపారు.. సాక్షాత్తు ప్రధానమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులు ప్రారంభించానని చెప్పారు..మీరు తయారు చేసిన బండి సంజయ్‌కు అన్యాయం చేయకండని అన్నారు.. మాలాంటి ధర్మ రక్షకులకు, ఉద్యమాలు చేసే వాళ్లకు మీరు అండగా నిలవకపోతే.. ధర్మం కోసం పాటుపడే వాళ్లు వెనకడుగు వేస్తారన్నారు.. మోదీ మళ్లీ ప్రధాని కాకపోతే భారత్ మరో పాకిస్తాన్‌లా మారే ప్రమాదం ఉందన్నారు. టెర్రరిస్టు కార్యకలాపాలు పెరుగుతాయన్నారు. కొన్ని ఇస్లాం సంస్థలు ఈ దేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తున్నయన్నారు. అందులో భాగంగానే దేశంలో ముస్లింల జనాభా 43 శాతం పెరిగితే.. హిందూ జనాభా 8 శాతానికి తగ్గిందన్నారు. ఇదే జరిగితే భారత్ పరిస్థితి ఏమిటో, ఎలాంటి ప్రమాదకరంగా మారబోతుందో అర్థం చేసుకోండన్నారు. మీరు వేయబోయే ఒక్క ఓటే రామబాణమై... భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చాలనుకునే వాళ్ల గుండెలను చీల్చాలన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నడు.. సర్జికల్ స్ట్రయిక్ జరిగిందని గ్యారంటీ ఏందని అడుగుతున్నడు.. రా.. నిన్ను విమానంలో, హెలికాప్టర్‌లో సరిహద్దుదాకా తీసుకుపోతానన్నారు.. జవాన్లను అవమానించేలా సీఎం మాట్లాడుతున్నడన్నారు. మోదీ లేకపోతే దేశమే లేదన్నారు. మోదీఏ లేకపోతే పాకిస్తాన్, బంగ్లాదేశమొల్లు వస్తరని చెప్పిన విషయం మర్చిపోయినవా అని ప్రశ్నించారు.. కాంగ్రెస్ పాలనలోనే... గోకుల్ చాట్, లుంబినీ పార్క్, దిల్ సుఖ్ నగర్‌లలో బాంబు పేలుళ్లు జరిగిన టెర్రరిస్టులు విస్ఫోటనం సృష్టించిన విషయం మర్చిపోయినవా అని ప్రశ్నించారు.. మోదీ పాలనలో బాంబు బ్లాస్టు కాదు కదా.. సుతిలీ బాంబులు కూడా పేలలేదనే సంగతి గుర్తుంచుకోమన్నారు.. కాంగ్రెసోళ్లు(శ్యాంపిట్రోడాను ఉద్దేశించి) సౌతిండియన్స్ ను ఆఫ్రికన్లలాగా ఉన్నారని అంటున్నాడన్నారు. ఆస్తిలో 60 శాతం స్వాధీనం చేసుకుంటామని అంటున్నడని ఆరోపించారు.. కరీంనగర్ ప్రజలు నన్ను ఎంపీగా గెలిపిస్తే.. మళ్లీ కొట్లాడుడే అన్నారు.. 6 గ్యారంటీల అమలుపై కొట్లాడేది బండి సంజయే అని తెలిపారు. కేసీఆర్ సర్కార్ మెడలు ఎట్లా వంచానో.. 6 గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ మెడలు వంచేది కూడా బండి సంజయే అని స్పష్టం చేశారు.. ముస్లింలంతా ఒక్కటై బండి సంజయ్‌ను ఓడించాలని కేసీఆర్ అంటున్నడనీ అన్నారు.. హిందువులారా.. మీరంతా స్పందించండన్నారు. నేను హిందూ ఓటు బ్యాంకు ద్వారా పక్కా గెలవబోతున్నానని అన్నారు. హిందువుల ఆశీర్వాదంతోనే బంపర్ మెజారిటీతో గెలవబోతున్నాని చెప్పారు.. నేను ఓడిపోతే పక్కా రాజకీయ సన్యాసం తీసుకుంటా, నా నోటి నుండి హిందుత్వం గురించి మాట్లాడనని అన్నారు.. కాషాయ జెండాను పట్టుకోనన్నారు.. కేసీఆర్.. నువ్వు ఓడిపోతే బీఆర్ఎస్ పార్టీని మూసేసి ఫాంహౌజ్‌కు పారిపోతవా? దమ్ముంటే నా సవాల్‌ను స్వీకరించాలన్నారు. కేసీఆర్ ఎంత మోసగాడంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో అడ్డంగా దొరికిపోతాడనే భయంతో దేశభద్రత, ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఇంటెలిజెన్స్ వద్ద డేటా మొత్తం ధ్వంసం చేసిండని ఆరోపించారు. ఈ మాట అన్నది రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్.. దేశద్రోహానికి పాల్పడ్డ కేసీఆర్‌ను ఎందుకు బొక్కలో వేయలేదన్నారు. ఎందుకు తాట తీయలేదు? దేశ భద్రత డేటాను ధ్వంసం చేస్తే ఎట్లా ఊరుకుంటావ అని ప్రశ్నించారు. కేసీఆర్ పక్కా దేశ ద్రోహి అని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్‌ను ఈపాటికే బొక్కలో వేసేటోళ్లమన్నారు. కేసీఆర్ ఫాంహౌజ్‌లోకి గుసాయించి సర్జికల్ స్ట్రయిక్స్ చేసి ఆయన సంగతి తేల్చేటోళ్లమన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై 12 శాతం ఓటు బ్యాంకుతో నన్ను ఓడించే కుట్ర చేస్తున్నారన్నారు. నాకు మీరున్నారనే ధైర్యంతో కొట్లాడుతున్ననీ వాక్యానించారు. నా హిందువులంతా నా వెంట ఉన్నారనే ధైర్యంతోనే గల్లీగల్లీలో తిరిగి మీకోసం పోరాడుతున్ననన్నారు. నన్ను ఓడించడానికి వందల కోట్లు ఖర్చు చేస్తున్నరని ఆరోపించారు. ఆ రెండు పార్టీల లక్ష్యం బండి సంజయ్‌ను ఓడించడమేన్నారు. మోదీ మళ్లీ ప్రధాని కాకుండా చూడటం కోసం, ఇద్దరూ రాత్రి కూర్చొని మాట్లాడుకుని మసీదు కేంద్రంగా ఓటుకు రూ.5వేలిచ్చి గెలవాలని కుట్ర చేస్తున్నరని ఆరోపించారు. ఈ సమయంలో హిందూ సమాజం ఏకం కాకుంటే.. ధర్మరక్షకులే కరువైతారన్నారు. వాళ్లంతా ఏబీసీ గ్యాంగ్.. ఏ అసదుద్దీన్, బి అంటే బీఆర్ఎస్, సీ అంటే కాంగ్రెస్... ఈ ఏబీసీ గ్యాంగ్ నన్నేం చేస్తదన్నారు. నా వెనుక రాజాసింగ్ ఉన్నడు.. నా వెనుక మోదీ ఉన్నడు.. నా వెనుక సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడే ఉన్నడన్నారు. నా వెనుక మీరంతా ఉన్నారు. మీ ఆశీస్సులతో బంపర్ మెజారిటీతో కరీంనగర్ ఎంపీగా గెలవబోతున్నాని చెప్పారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టండి

**-హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతం చేసే కుట్ర**
**-యువకుల్లారా అభివృద్ధికి ఓటేసి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి**
**-రెండు నెలల బీఆర్ఎస్ ప్రచారానికి అపూర్వ స్పందన**
**-బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్**



**కరీంనగర్,ప్రభాతవార్త:** గడిచిన రెండు నెలల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీకి అనూహ్య స్పందన వచ్చిందని, గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ గులాబీ జెండాకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు..శనివారం ఓ హోటల్‌లో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి వినోద్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, 7 నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం చేయడం జరిగిందని అన్నారు.. ఈసారి కరీంనగర్ ప్రజలు తనను ఎంపీగా ఆశీర్వదించబోతున్నారని వెల్లడించారు.. కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో గ్రామీణ వ్యవస్థ విధ్వంసం అయిందని... ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. తెలంగాణలో సాగు నీటి సమస్య, మళ్లీ కరెంటు కోతలు మోటార్లు, ట్రాన్ ఫార్మర్లు కాలిపోవడం మొదలైందని.. అన్నారు. తెలంగాణలో మార్పు తెస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచిందని.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కరెంటు మోటార్, ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా కాలిపోలేదని.. దీనితో తెలంగాణ వ్యాప్తంగా ప్రజల్లో మళ్లీ కేసీఆర్ రావాలనే ఆకాంక్ష మొదలయిందని అన్నారు.. మళ్లీ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కారు.. కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.. తెలంగాణ మెజార్టీ స్థానాల్లో జూన్ 4న గులాబీ జెండానే మళ్లీ ఎగురుతుందని.. ఎంపీగా తాను భారీ మెజారిటీతో గెలుస్తున్నాని వినోద్ ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని.. కరీంనగర్‌లో అభివృద్ధి చేయలేక.. అభ్యర్థి ఫోటో లేకుండా మోడీ ఫోటో పెట్టి బండి సంజయ్ ప్రచారం చేస్తున్నారని అన్నారు.. అభ్యర్థి బొమ్మ లేకుండా దేశంలో ఎక్కడా ప్రచారం చూడలేదన్నారు. మోడీ ప్రధానిగా ఉన్న పదేళ్ల కాలంలో తెలంగాణ హక్కుల కోసం కరీంనగర్ అభివృద్ధి కోసం మోదీతో పాటు, కేంద్ర మంత్రుల దగ్గరికి చాలా సార్లు వెళ్లినట్లు వినోద్ కుమార్ గుర్తు చచేసారు.. ఎంపీగా గెలిచిన బండి సంజయ్ పార్టీ సమావేశాల్లో మాత్రమే మోదీని కలిశారని, ఏనాడు కూడా ఆలయాలకు. అభివృద్ధి పనుల కోసం నిధులు అడగలేదని అన్నారు.. ప్రజా సమస్యలను గాలికొదిలి.. పార్టీ మీటింగ్‌లకు బండి పరిమితమయ్యారని అన్నారు. వేములవాడకు ఎన్నికల ప్రచారానికి వచ్చిన మోదీ రాజన్న ఆలయానికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.. రాజన్న ఆలయానికి నిధులు కేటాయించడానికి హామీ ఇవ్వడానికి.. ఎన్నికల కోడ్‌కు ఏం సూంబంధం అని ప్రశ్నించారు.. బండి సంజయ్ ఇంకెన్ని రోజులు ప్రజలను మభ్యపెడతారు.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బండికి ఓటమి తప్పదని, ప్రజల అభివృద్ధికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ టూరిజం కార్పొరేసన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, అక్బర్ హుస్సేన్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## ముందస్తు మదర్స్ డే వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137/ఏ వారి ఆధ్వర్యంలో ముందస్తు మదర్స్ డే వేడుకలను శనివారం కరీంనగర్ కొతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళ సభ్యులను మదర్స్ డే సందర్భంగా సన్మానించి, గౌరవించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ.. కనిపించే దేవత అమ్మా అని, అమ్మ ప్రేమ, అనురాగం వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ ఆప్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137/ఏ జిల్లా గవర్నర్ చెర్మాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా క్లబ్ ఇంటర్నేషనల్ బోర్డు మెంబర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, కోలా అన్నారెడ్డి, ఈద కుమారస్వామి, పాస్ట్ డిస్టిక్ గవర్నర్ గాలిపెల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన డిఆర్డీఓ



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పనులను కరీంనగర్ డిఆర్‌డీఓ శ్రీధర్ శనివారం పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో డిఆర్‌డీఓ మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే పనివద్దకు చేరుకొని పనులను ముగించుకొని వెళ్లాలని, ఎండల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గంగిపల్లి, దేవంపల్లి గ్రామాల అమ్మఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అలీగే లలితాపూర్ గ్రామంలో మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఎంపీడీవో నర్సయ్య, ఎంపీఓ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం

**- బండి సంజయ్ కరీంనగర్‌కు ఒక్కరూపాయి నిధులు తేలేదు**
**- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేసిన అభివృద్ధి ఏమిలేదు - మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్,ప్రభాతవార్త:** యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు... కరీంనగర్ డిసిసి కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రెస్ మిట్ నిర్వహించి మాట్లాడారు... ఓటు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికని చెప్పారు. నియంతృత్వ దోరణికి చరమగీతం పాడాలన్నారు.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు... 5 నెలల క్రితం రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు... మరింత అభివృద్ధి రాష్ట్రంలో జరగాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తరపున పోటీ చేసే అభ్యర్థులనీ ప్రజలు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు... ఎన్నికల కోడ్ ముగియగానే రేషన్ కార్డులు అందజేస్తమన్నారు.. నూతన పెన్షన్లు మంజూరు చేయడమే కాకుండా, ఇప్పుడున్న పెన్షన్లు పెంచుతామన్నారు. ఆగస్టు నెలలో 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.. పెండింగ్ ప్రాజెక్టులకు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు.. భారత దేశం నా మాతృ భూమి, భారతీయులందరూ నా సహోదరులు అనే మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.. మతపరమైన లబ్ధి పొందాలని, విద్వేషాల ద్వారా గెలవాలని బీజేపీ పార్టీ చూస్తుందన్నారు.. ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై అందుబాటులో ఉండాలి కానీ.. అవన్నీ వదిలిపెట్టి మత పరమైన అంశాలను ప్రేరేపించడం ద్వారా గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో గెలిచిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తోడుగా పార్లమెంట్ సభ్యుడు రాజేందర్ రావును గెలిపించండని కోరారు.రాష్ట్రంలో అన్ని పనులు సక్రమంగా జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండాలన్నారు.370 నుండి 400 సీట్లు గెలుస్తామని చెప్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బీజేపీ చేస్తుందన్నారు.. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అండగా ఉండండి.. పోలింగ్ తేదీ మే 13న ప్రతీ ఒక్కరూ, హస్తం గుర్తుపై ఓటు వేసి వెలిచాల రాజేందర్ రావునీ గెలిపించడని మరోసారి ఆయన స్పష్టం చేశారు.. ప్రెస్ మీట్‌లో కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరెపల్లి మోహన్, హుస్నాబాద్ కాంగ్రెస్ నేత బొమ్మ శ్రీరాం చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**ఫ్రీ అండ్ ఫైర్ ఎలక్షన్ కొరకే ఫ్లాగ్ మార్చ్**

**ప్రశాంత వాతావరణంలో**

**ఎన్నికల నిర్వహణకు**

**అన్ని వర్గాల ప్రజలు**

**పోలీసులకు సహకరించాలి**

*జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త):*



జిల్లా కేంద్రంలో 300 మంది జిల్లా పోలీస్,కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతును జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ మంచి నీళ్ల బావి నుండి తీన్‌కానీ,టవర్ సర్కిల్,న్యూబస్ స్టాండ్ ప్రాంతాలలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరుగనున్న పోలింగ్‌నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు ఎస్పీ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విదంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆద్వర్యంలో 10 ఫ్లాగ్ మార్చ్‌లను నిర్వహించడం జరిగిందని అన్నారు.జిల్లా పోలీస్ సిబ్బందికి సహాయంగా కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు జిల్లాకు రావడం జరిగిందన్నారు .మద్యం.నగదు,ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియామవళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విదంగా ఎవరైనా ప్రవర్తిసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్, భీంరావు,ఎఎస్పీ శివం ఉపాధ్యాయ డిఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్,ఇన్స్పెక్టర్లు వేణుగోపాల్,ఆరిఫ్ అలీ, రవి, రామ్ నర్సింహారెడ్డి ఖాన్, ఆర్ఐలు వేణు, రామకృష్ణ, జనిమియా, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది,కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**పోలీస్ అధికారులు,సిబ్బంది**

**ఎన్నికల విధులను**

**సక్రమంగా నిర్వర్తించాలి**

*జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త):*



జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు,సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లాకు వచ్చిన పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల విదులకు వచ్చిన సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్స్,వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీస్ అధికారులు,సిబ్బందికి,ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ,ఎన్నికల విదులు ఏ విదంగా పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బంది చేయవలసిన చేయకూడదని విధుల గురించి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ క్షుణ్ణంగా వివరించారు .ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లరాదన్నారు .ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ఉండాలని,అనవసర విషయాలు చర్చించవద్దన్నారు.పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అదికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు ఎవ్వరు కూడా సెల్ ఫోన్‌లు, మందుగుండు సామాగ్రి,ఇంక్ బాటిల్స్,వాటర్ బాటిల్స్, పోలింగ్ బూత్ లోనికి తీసుకెళ్లరాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు.పోలింగ్ ముగిసిన తరువాత ఉన్నతాదికారులు ఆదేశాలు లేనిదే ఎవ్వరూ కూడా తమ విధుల నుండి వెళ్లరాదన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తుమన్నారు.భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియామాలను పక్కగా అమలు చేస్తామన్నారు .ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఆస్కారం ఉన్న వెంటనే సంబందిత యస్ఎచ్ఒలకు రూట్ మొబైల్ అధికారికి సమాచారం అందించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ అధికారి అనుమతి లేనిది పోలింగ్ స్టేషన్‌లోనికి వెళ్లరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్‌కుమార్, భీంరావు, ఎఎస్పీ శివం ఉపాధ్యాయ, డిఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్, ఉమామహేశ్వర రావు, గంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వేణుగోపాల్, ఆరిఫ్ అలీ ఖాన్, రవి,రామ్ నర్సింహారెడ్డి, సురేష్,నవీన్,ఆర్ఐలు వేణు, రామకృష్ణ,జనిమియా,ఎస్సైలు పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితంలో కొసకు వచ్చిన

**మీ దీవెనలు కావాలి**

**అంతర్గాం ప్రజలు అండగా నిలిచి**

**ఎంపిగా గెలిపించండి**

**నిజాంబాద్ కాంగ్రెస్**

**ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త):*



మహిళలు, యువకులు, వృద్దులను ఆప్యాయంగా పలుకరిస్తూ,ఓటు వేయాలని జీవన్‌రెడ్డి అభ్యర్థించారు.అంతర్గాం,ఒడ్డెర కాలనీలో నిజాంబాద్ కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి ముమ్మరంగా శనివారం ప్రచారం నిర్వహించారు.స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్‌లో పోటీ చేయాలని పార్టీ ఆదేశించినా రాజకీయ జన్మనిచ్చిన జగిత్యాల ప్రజలకు సేవా చేయాలని నిజాబాద్ పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్నానన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ,అభివృద్ది అయినా సంక్షేమం అయినా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దసరాలోగా అంతర్గాం హనుమాన్ ఆలయ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయిస్తా అని హామీ ఇచ్చారు.ఒడ్డెర కాలనీలోని సీతారాముల ఆలయానికి 50 లక్షల మంజూరు చేశామని ,20 లక్షలతో సిసి రోడ్లు వేయించామని,ఇల్లులేని వారికి ఇళ్లు కట్టించే బాధ్యత నాది జీవన్‌రెడ్డి బరోసా నిచ్చారని,బైపాస్ రోడ్డు వేసి,అంతర్గాం అభివృద్దికి కృషి చేసిన అని గుర్తు చేశారు.జితేందర్ రావు అంతర్గాంలో సబ్ స్టేషన్ కావాలని ఒత్తిడి చేస్తే ఏర్పాటు చేసినామని అన్నారు.గీతా కార్మికులకు ఉపాది కల్పించేందుకు ఈత వనం పెట్టించిన ఘనత జితేందర్ రావుది అన్నారు.ఇల్లులేని వారికి ఇళ్ల నిర్మించే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే ఎన్నికల్లో బిజెపి,బిఆర్ఎస్ కుమ్మక్కై నన్ను ఓడించారని అన్నారు.మరోమారు పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను ఓడించాలని కుట్ర చేస్తున్నారని అన్నారు.ఎంపిగా గెలిచిన తర్వాత తిరుపతి రైలును జగిత్యాల వరకు పొడిగిస్తానన్నారు.అంతర్గాంలో ఇంటర్ కళాశాలను ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మీ వెంటే ఉంటాం మిమ్మల్ని గెలిపించుకుంటాం అని నినదించిన అంతర్గాం ప్రజలు.గ్రామ పంచాయతీకి రూ.25 లక్షలు మంజూరు చేశారు.ఒడ్డెర కాలనీ సీతారాముల గుడి నిర్మాణం కోసం రూ.50 లక్షలు మంజూరు చేయించారు.జీవన్‌రెడ్డి ఒడ్డెర కాలనీ దత్తత తీసుకువచ్చారు.అభివృద్దికి మారు పేరు జీవన్‌రెడ్డి,జీవన్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.ఎమ్మెల్యేగా ఓడిపోయిన హనుమాన్ టెంపుల్ కోసం రూ.1 కోటి మంజూరు చేశారని గుర్తు చేశారు.జీవన్‌రెడ్డి ది లోకల్ సమస్య ఉన్న పరిష్కరించేందుకు జీవన్‌రెడ్డి అందుబాటులో ఉంటారు.ప్రజలు అందరు చేతి గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపిస్తామని నినదించారు.

జగిత్యాల వార్త

## ఈనెల 13నన నృసింహ నవరాత్రోత్సవాలు ప్రారంభం

*ధర్మపురి,(ప్రభాతవార్త):*



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయంలో ఈనెల 13న నృసింహ నవరాత్రోత్సవాలను ప్రారంభించడం జరుగుతుందని దేవస్థానం ఈవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 13న ప్రారంభమై 21తో ముగుస్తాయని ప్రతి రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో ఉత్స వాల్లో పాల్గొనాలని ప్రకటనలో ఆయన కోరారు.

## గోదావరి నదిలో మునిగి వ్యక్తి గల్లంతు

*ధర్మపురి,(ప్రభాతవార్త):*

ధర్మపురి గోదావరి నదిలో శనివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మునిగి గల్లంతయ్యారు.సాయంత్రం వేళలో సదరు వ్యక్తి స్నానం కోసం సత్యవతి గుండంలో మునిగాడు.ఈత రాకపోవడంతో కేకలు వేయడంతో అక్కడే ఉన్న మరి కొందరు వ్యక్తులు సదరు వ్యక్తిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ నదిలో మునిగిపోవడంతో కాపాడలేకపోయారు. గల్లంతైన వ్యక్తి గురించి వెలికి తీయించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. గల్లంతైన వ్యక్తి గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్‌లో చేరిన కోరుట్ల యూత్ ఐకాన్ పుప్పాల నాగరాజు

*కోరుట్ల, (ప్రభాతవార్త):*



పట్టణానికి చెందిన కోరుట్ల పసేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ కండువ కపిప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనను పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- మల్లాపూర్ ఎస్సైకిరణ్‌కుమార్ గౌడ్**

*మల్లాపూర్, (ప్రభాతవార్త):*

ఈ నెల 13న సోమవారం రోజున జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఎస్సై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హాకుకను వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళి దృష్ట 104 సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద ప్రజలు గుమ్మికూడి ఉండరాదని అన్నారు. పోలింగ్ స్టేషన్‌లలో సెల్ ఫోన్‌లు అనుమతి లేదని ఓటర్స్ దీన్ని గురించి ఎవరు కూడా పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లు తీసుకువెళ్ల వద్దని అన్నారు. పోలింగ్ స్టేషన్ చుట్టు ప్రక్కల ఇండ్లలో ఎన్నికల రోజు కొత్త వ్యక్తులు ఉండరాదని అన్నారు. ఎన్నికల నియామావళికి విరుద్దంగా ఎవరైన వ్యవహరించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో మద్యం డబ్బులు పంపిణీ చేపడితే చర్యలు తప్పవని అన్నారు.

పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

### ఓటరు గుర్తింపు కార్డు లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ

# ఫొటో గుర్తింపు కార్డుల ద్వారా ఓటు వేయవచ్చు

## - పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఓటరు గుర్తింపు కార్డు లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమిషన్ కల్పించిందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ఇజిఎ, జాబ్ కార్డు, బ్యాంక్, పోస్టు ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్పిఆర్కింద ఆర్జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పిఎస్‌యులు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫొటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డులలో ఏదో ఒక దానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్న పోలింగ్ రోజు మే 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును



వినియోగించుకోవాలని సూచించారు.

### ప్రశాంతమైన వాతావరణంలో

# ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యం

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రశాంతమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రామగుండం పోలీస్ కమిషనర్



ఎం.శ్రీనివాస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలోల భాగంగా మే 13వ తేదీన జరుగనున్న పోలింగ్ సందర్భంగా ఈవిఎంల తరలింపు పోలింగ్ కేంద్రాల వద్ద, అదేవిధంగా తిరిగి ఈవిఎంలు



స్రా ట్రాంగ్ రూంలకు చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బందితో పెద్దపల్లి పట్టణం రంగంపల్లిలోని పద్మ గార్డెన్ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ బూత్‌ల వద్ద, ఇతర డ్యూటీలు, రూట మొబైల్స్ ఇన్‌ఛార్జి అధికారులకు పలు సూచలను, ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ పట్ల చేయాల్సిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బదికకి అందించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలస్తవం చూపరాదని, ఎన్నికల నిర్వహన ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఈ చిన్న సంఘటన జరగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి



చేతన, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, ట్రాఫిక్ ఎసిపి జాడి నరసింహులు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

## - పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
## - ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో పెద్దపల్లి లోక్ సభ స్థానానికి పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు, మంథని, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. ఈ ఎన్నికలో 15లక్షల 96వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 221 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 మహిళా, ఒక దివ్యాంగుల, ఒక యూత్, ఒక మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 131



పోలింగ్ కేంద్రాలలో సిసి కెమరాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మే 13న జరుగనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# నిబంధనలు పాటించాలి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ ఆఫీసర్లు నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఆడిటోరియంలో చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించిన సెక్టార్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి జాగ్రత్తగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఏ చిన్న సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్‌లలో వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సెక్టార్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా పద్ధతివేతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు నరేందర్, భాస్కర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ వైస్ ఎంపీపీ రాచమల్ల సురేష్



మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను చూసి ఆకర్షితులై నేడు పట్టణంలోని జువ్వాడి నర్సింగరావు సమక్షంలో మాజీ వైస్ ఎంపీపీ రాచమల్ల సురేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళి సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందేల కాంగ్రెస్ కార్యకర్త సైనికులు పని చేయాలని కార్యకర్తలకు జువ్వాడి నర్సింగరావు సూచించారు. ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీకి జీవన్‌రెడ్డిని ఢిల్లీకి బహుమతిగా పంపిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రం మనదే కేంద్రంలో ప్రభుత్వం మనదే అన్న విధంగా ప్రతి కార్యకర్త ఒక సైనికులు లాగా పని చేసే రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం అని మాజీ ఎంపీపీ సురేష్ అన్నారు. రాబోవు రోజుల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలను కూడా అత్యధికంగా కైవసం చేసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చెన్నమనేని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి, కోలు రాజు, రాజు, బండి నర్సయ్య, రాసముల మహేష్, లక్ష్మణ్, రాము, మోహన్ రావు, జరుపుల గోవింద్, మంగత్తు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఏఈవో సస్పెన్షన్

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్ సస్పెండ్ అయ్యారు. ఏఈవోను సస్పెండ్ చేస్తూ రామాలయం ఈవో రమాదేవి శనివారం ఉత్తర్వులు విడుదల చేసినట్లు తెలిసింది. ఒక సత్రం నిర్మాణం విషయంలో ఒక ప్రైవేటు సంస్థ నుంచి సొమ్ములు వసూలు చేశారన్న ఆరోపణలపై గతంలో దేవాదాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు. పత్రికలలో కూడా దీనిపై అనేక కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో విచారణ అనంతరం భద్రాచలం రామాలయంలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్‌కుమార్‌ను ఆలయ ఈవో రమాదేవి సస్పెండ్ చేసినట్లు తెలిసింది. దేవస్థానం నుంచి మాత్రం సంబంధించి అధికారిక ప్రకటన వెలువడలేదు. పూర్తి స్థాయి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రత్యక్ష దేవతలు నర్సులు

**- 6956 మందికి నర్సింగ్ ఆఫీసర్ల నియామకాలు**

**- అందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి - నేడు మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి కుటుంబానికి నర్సులే డాకర్లు అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 6956 మందికి 31 జనవరి 2024 రోజున నర్సింగ్ ఆఫీసర్లుగా నియామక పత్రాలు అందజేశారు.రేయింబవళ్లు రోగులను కంటికి రెప్పలా కాపాడుతూ వారి బాగోగులు చూస్తున్నది నర్సులనేది వాస్తవం,వైద్యులతో పాటు నర్సులు అందించే సేవలు వెలకట్టలేనిది.కాలిన గాయాలతో దవాఖానాలకు వచ్చే బాధితులు అయినా రోడ్డు ప్రమాద క్షతగాత్రులు అయినా పురిటి నొప్పులతో వచ్చే గర్భిణీ లైన,మరింకేవరి కయినా తోబుట్టువులు,తల్లులుగా మొదట సేవలు అందించేది వాళ్లే,కరోనా మహమ్మారి వైరస్ పరిస్థితుల్లో ఆసుపత్రులకు వచ్చిన కోవిడ్ బాధితులకు నర్సులు తమ ప్రాణాలను లెక్క చెయ్యకుండా వైరస్‌ను ఎదురొడ్డి ఎందరికో ప్రాణాలు పోశారు.ప్రత్యక్ష దేవతలుగా నిలిచారు.ఆదివారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆ వీర వనితలకు సెల్యూట్ కొడదాం.నర్సుల దినోత్సవం ఇలా మొదలైందని టిబిసి ఉద్యోగుల జెఎసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఇలా వివరించారు.నర్సు వృత్తి గౌరవానికి ప్రతీక అయిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజు 1820 మే 12వ తేది 1854లో క్రిమియన్ యుద్ధం సందర్భంగా 38 మంది నర్సుల బృందం గాయపడిన సైనికులకు విశిష్ట సేవలు తమ ప్రాణాలు లెక్క చేయక అందించారు.అందుకు ఆ బృంద నాయకురాలు నైటింగేల్ మార్గ దర్శకురాలు.నిరంతరం దాడులు జరుగుతున్న వేరవక రాత్రి అంతా సేవలు అందించేందుకు దీపం పట్టుకొని తిరిగేది.దీంతో ఆమెను లేడి విత్ ద ల్యాంప్ అని పిలిచేవారు.ఇంటర్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ 1965 నుంచి రోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు.నైటింగేల్ చేసిన త్యాగ పూరితమైన కృషి ఫలితంగా నేడు నర్సు వృత్తి కొనసాగడం మే కాదు.వైద్య రంగానికి వన్నె తెచ్చింది.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పనిచేసిన స్టాఫ్ నర్సు ప్రమితకు రాష్ట్ర స్థాయి వైద్య సేవా పురస్కారం జిల్లా కేంద్ర ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ మాడిశెట్టి ప్రమితకు రాష్ట్రస్థాయి వైద్య సేవా పురస్కారాన్ని 2022 ఎప్రిల్ 22న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెడ్ నర్సులు దేవిక,లలిత మేరి,లతో పాటు పలువురు సైతం ఉత్తమ సేవలు అందిస్తున్నారు.6956 నర్సింగ్ పోస్టులకు నియామకాలు కొత్త నర్సుల అవసరం గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024 జనవరి 31న ఎల్ బి స్టేడియంలో 6956 మందికి నర్సింగ్ పోస్టులకు నియామకపత్రాలు అందజేశారు.

**నర్సింగ్ ఆఫీసర్లకు వేతనాలు స్థిరీకరించాలి**

**హరి అశోక్‌కుమార్,రాష్ట్ర బీసీ ఉద్యోగుల జెఎసి**



నర్సింగ్ ఆఫీసర్ల వేతనాలు కొత్త పిఆర్‌సిలో ఫిట్మెంట్ 50 శాతం వరకు పెంచుతూ స్థిరీకరించాలి.సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లకు గెజిటెడ్ హోదా ఇవ్వాలి.రిస్క్ తదితర బత్యాలు పెంచాలి. నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు జయమ్మ, మరియమ్మ,నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ రుదావత్ తదితరులు సైతం పిఆర్‌సి చైర్మను కోరారు.


**ప్రాణాలకు తెగించి సేవలు అందించాం**

**ఎం.ప్రమిత స్టాఫ్ నర్స్, వైద్య సేవా పురస్కార అవార్డు గ్రహీత,జగిత్యాల**



కరోనా వేవ్‌లో ప్రాణాలకు తెగించి కోవిడ్ వార్డులో విధులు నిర్వహించాం.బాధితులకు కుటుంబ సభ్యులే దూరంగా ఉన్న పరిస్థితుల్లో సహచర నర్సులు వైరస్ బారిన పడుతున్నా భయపడక మేము దగ్గరుండి అన్ని రకాలుగా భరోసా కల్పించగా ఎంతో మంది మళ్లీ ఆరోగ్యంతో ఇంటికి వెళ్లడం ఎంతో సంతోషాన్నిచింది.డాక్టర్లు సూచించిన చికిత్సలను పరిపూర్ణముగా అందిస్తూ కంటికి రెప్పలా రోగులకు అంకిత భావంతో సేవలు అందిస్తున్నాము.

# పోలింగ్ పర్సనల్ మూడవ ర్యాండమైజేషన్ నిర్వహణ







**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలింగ్ పర్సనల్ మూడవ ర్యాండమైజేషన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.శనివారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిజాంబాద్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు సమక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ సిబ్బంది థర్డ్ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ యాస్మిన్,అదనపు కలెక్టర్లు టిఎస్ దివాకర్, పి.రాంబాబు, ఆర్డీవోలు పి.మధుసూదన్, ఆనంద్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హనుమంత్‌రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సాదాబ్ హాకీమ్, సాంకేతిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

**- పోలింగ్ అధికారుల థర్డ్ రాండమైజేషన్ పూర్తి - కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్,ప్రభాతవార్త:** మే 13న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ మినహా మిగతా ఆరు నియోజకవర్గాల వారీగా పోలింగ్ అధికారుల థర్డ్ రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ అమిత్ కటారియా పర్యవేక్షించారు. రాండమైజేషన్ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కరీంనగర్ చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల వారీగా పీవోలు, ఏపీవోలు, ఓపీఓలను పోలింగ్ స్టేషన్‌లకు కేటాయించామని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి 395 పోలింగ్ స్టేషన్‌లకు 1804 మంది, చొప్పదండిలో 327 పోలింగ్ స్టేషన్‌లకు 1528 మంది, మానకొండూర్‌లో 316 పోలింగ్ స్టేషన్‌లకు 1472 మంది, హుజురాబాద్‌లో 305 పోలింగ్ స్టేషన్‌లకు 1404 మంది పీఓలు, ఏపీఓలు, ఓపీవోలను అలాట్ చేశామని తెలిపారు. అలాగే సిరిసిల్లలో 287 పోలింగ్ స్టేషన్‌లకు 1376 మంది, వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి 260 పోలింగ్ స్టేషన్‌లకు 1232 మంది పీవోలు, ఏపీవోలు, ఓపీఓలను కేటాయించామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం ఆరు నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 8816 మంది పీఓలు, ఏపీవోలు, ఓపీవోలు విధులు నిర్వర్తించనున్నారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, సీపీఓ కొమురయ్య, కలెక్టరేట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండల కేంద్రంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల యందు ఏర్పాటు చేసిన పెద్దపల్లి పార్లమెంట్ కు సంబంధించిన మంథని,పెద్దపల్లి,రామగుండం,ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూంలు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మంగళవారంపరిశీలించారు.ఓట్ల లెక్కింపు కేద్రాల ఏర్పాట్లకు సంబంధించిన వాటిపై పలు సూచనలు చేశారు.అదేవిధంగా మంథని అసెంబ్లీ సెగ్మెంట్ డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. తహశీల్దార్‌లు రాంచందర్ రావు,రామ్మోహన్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు పటిష్ఠ భద్రత

మొదటి పేజి తరువాయి..




కమిషనరేట్‌లో పార్లమెంట్ ఎన్నికలపై మీడియాకు వర్క్‌షాప్ విత్ మీడియా పర్సనల్ కార్యక్రమాన్ని రామగుండం కమిషనరేట్‌లో శనివారం నిర్వహించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు కమిషనరేట్‌లోని పోలీసు అధికారులందరూ ఓటర్లకు ప్రలోభాలకు గురి చేసే ఎలాంటి వస్తువులను సరఫరా చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి రామగుండం కమిషనరేట్ యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని, ఎన్నికల నిర్వహనకు సంబంధించి, ఎన్నికల వేళ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా అన్ని ప్రణాళికలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా ఫ్లయింగ్‌స్క్వాడ్ టీమ్స్, స్ట్రాజికల్ సర్వేలెన్స్ టీమ్స్, కండక్ట్ కోడ్ టీమ్స్, స్టాటికల్ సర్వేలెన్స్ టీమ్స్ చెక్ పోస్టు ఏర్పాటు చేసి అక్కడ సివిల్ పోలీస్, స్టాటికల్ సర్వేలెన్ సిబ్బంది కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్ 24/7 తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లోక్ సభ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర పారా మిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ అమలు రోజు నుంచి ప్రేరేపిత రహిత ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటి వరకు జప్తు చేసిన వాటి వివరాలను సిపి వెల్లడించారు. ఇందులో రూ.1,79,23,892 నగదు, రూ.81,02,691 విలువ గల 1.042 కేజీల బంగారం, 6.734 కేజీల వెండి స్వాధీనం చేసుకున్నామని, అదేవిధంగా 4,17,775 విలువజేసే 11.211 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని, మద్యం 2845.73 లీటర్లు, పటిక 23 కేజీలు, బెల్లం 22 కేజీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ 15,03,069 రూపాయలుంటుందని, 671 కేసుల్లో 1444 మందిని 107, 110, 151 సిఆర్‌పిసి సెక్షన్ల కింద బైండోవర్‌చేసినట్లు తెలిపారు. ఓటు వజ్రాయుధమని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణం కల్పించి, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచి ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సురేంద్ర, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరి జీవితంలో వెలుగులు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మరణాంతరం మట్టిలో వృథాగా పోయే శరీర అవయవాలను మరొకరికి ధాన్యం చేయడం గొప్ప విషయమని, నేత్రదానంతో మరో ఇద్దరి జీవితంలో వెలుగులు నిండుతాయని పలువురు వక్తలు అన్నారు. యైటింకక్లయిన్‌కాలనీకి చెందిన ఆదేపు కాత్యాయని ఇటీవల అకాల మరణం చెందింది. ఆమె నేత్రాలను దానం చేస్తే ఇద్దరి చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్దీ కవిత అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులను మృతురాలి మేనమామ అయిన రామగుండం పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచి సిఐ కూచన శ్రీనివాస రావు స్పందించి, కుటుంబ సభ్యులను ఒప్పించారు. దీంతో ఆమె నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్‌కు దానం చేయగా, శుక్రవారం వారి నివాసంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదాతకు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం నేత్రదాత తల్లిదండ్రులు ఆదేపు సురేష్ మమతను సదాశయ ఫౌండేషన్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానంపై ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు మారెల్లి రాజిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, అనంత రాములు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెఎస్.వాసు ఉన్నారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబాన్ని ఓసిపి 3 పిఓ రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకులు వైవి రావు, కోట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రాజమహేందర్ రెడ్డి, దబ్బెట శంకర్ తదితరులున్నారు.

## ప్రశాంత ఎన్నికలకు భద్రత



రుద్రంగి, మే 11, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నామని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలతో గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి పోలీస్ కవాతు నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారిగా నిఘా, పర్యవేక్షణ ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు, గొడవలు జరిగిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గ్రామంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించారని కోరారు. ఎన్నికల నేపథ్యంలో మధ్యం డబ్బుపై ప్రత్యేక నిఘా ఉటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్,క కేంద్ర సాయుధ బలగాల సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

మేడిపల్లి, ప్రభాతవార్త:

ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై శ్యామ్‌రాజ్ సూచించారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదని 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గమనించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గస్తీ తిరుగుచున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేత



రామగిరి-ప్రభాతవార్త

ఆర్జీ-3 ఏరియా ఓసిపి-2 కు సంబంధించిన ఏజెన్సీ కాంట్రాక్టర్ చిలువేరు వెంకటేశం ఓసిపి-2 లో పనిచేస్తున్న 42 మంది కాంట్రాక్టు కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేశారు.సి గ్రూప్ కు సంబంధించిన వర్క్ అన్‌స్కిల్డ్ 28 మంది కాంట్రాక్టు కార్మికులు మరియు టెక్నీషియన్స్ కు సంబంధించిన వర్క్ పిట్టర్స్ అండ్ ఎలక్ట్రీషన్స్,స్కిల్డ్ 14 మంది కాంట్రాక్టు కార్మికులకు షర్టు,షూస్,హెల్మెట్,గ్గాస్ మాస్కులు,రేడియం జాకెట్,హాస్పిటల్ బుక్స్ అందజేశారు.ఈ కార్యమ్రంలో కాంట్రాక్టు కార్మికులు నేరెళ్ళ శ్రీనివాస్,వేగోళపు తేజ,మట్ట ఓదెలు,అజయ్,సంపత్ తదితరుల ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంపిసెట్ ప్రవేశ పరీక్షలు



రామగిరి-ప్రభాతవార్త

గత ఐదు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మసీ(ఇపిసెట్) ప్రవేశ పరీక్ష శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి.మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం 95 మంది విద్యార్థులకు 94మంది విద్యార్థులు హాజరైనారు.మూడు రోజుల పాటు జరిగిన ఇంజనీరింగ్ విభాగంలో 540 మందికి 89 శాతంతో 483 మంది విద్యార్థులు పరీక్ష వ్రాసినట్టు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు.రెండు రోజులపాటు జరిగిన అగ్రికల్చర్,ఫార్మసీ విభాగంలో 285 మందికి 98 శాతంతో 275 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారు.ఐదు రోజులపాటు రామగిరి పోలీస్ బృందం బందోబస్తు నిర్వహించడంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగలేదని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## పాఠశాలల పున:ప్రారంభం వరకు రిపేర్లు పూర్తిచేయాలి

అశ్వాపురం,మే11,ప్రభాతవార్త.

పాఠశాలల పున:ప్రారంభం వరకు మైనర్ రిపేర్లు ప్యాచ్ వర్క్ డ్యూయల్ డెస్క్ బల్లాల రిపేర్లు పూర్తి చేయాలని భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లొడిగ రామారావును ఆదేశించారు.మండలపరిధిలోని గొందిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను శనివారం ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆశ్రమ పాఠశాలలోని టాయ్‌లెట్లు వాష్‌రూమ్‌లు డార్మెటరీ తరగతి గదులు పరిశీలించారు.పాఠశాలలకు సెలవు ప్రకటించినప్పటినుండి పాఠశాలను తరగతి గదులను శుభ్రపరచకుండా వుండటంతో ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల ప్రత్యేక అధికారులు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలకు సంబంధించిన ప్యాచ్ వర్క్‌లు మైనర్ రిపేర్లు అన్ని తరగతి గదులలో డైనింగ్ హాలులో గాలి వెలుతురు సక్రమంగా వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ఆశ్రమ పాఠశాలలోకి క్రిమి కీటకాలు చేరకుండా వుండేందుకు కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు.డార్మెటరీ తరగతి గదులకు అల్ఫాబెట్ ప్రకారం నెంబర్లు వేయాలని,విద్యార్దులు పడుకునే రూములలో నాలుగు బెడ్లకు ఒక ఫ్యాన్ తప్పనిసరిగా వుండాలని తెలిపారు.కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ వేరువేరుగా వుండాలని లైట్లు ఫ్యాన్లు అమర్చేపనులు ఈ నెల 15నుండి చేపట్టి 20నాటికి పూర్తి చేయాలన్నారు.విద్యార్దులు నేలపై పడుకోకుండా డబుల్ కాట్ మంచాలను కట్‌చేయించి ప్రతి విద్యార్ది బెడ్‌పై పడుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు.టాయ్‌లెట్లు వాష్‌రూమ్‌లు పరిశుభ్రంగా వుంచాలని ఆదేశించారు.పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా వుంచాలని అన్నారు.డ్రైనేజీలో మురికినీరు నిల్వ వుండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట**

## ఇల్లంతుకుంట కేంద్ర పోలీసు బలగాల కవాతు



ఇల్లంతకుంట, మే 11, ప్రభాతవార్త :

ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు జవారిపేట తదితర గ్రామాలలో శనివారం రోజున కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ కవాతు నిర్వహించారు. ఈ కవాతులో సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ ఇల్లంతకుంట ఎస్ఐఎల్ రాజు గౌడ్ కేంద్ర పోలీసు బలగాల కబాతులలో పాల్గొన్నారు. మండలంలో ఓటర్లు నిర్భయంగా ఓటు వేయడానికి వారిలో ధైర్యాన్ని కల్పించేందుకు గాను ఈ కవాతు నిర్వహించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవాలని ఇల్లంతకుంట ఎస్ఐ రాజు గౌడ్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు గుంపుగా ఉండకూడదని అని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ఫోన్ అనుమతించరు కాబట్టి సెల్ఫోన్ ఎవరు కూడా పోలింగ్ కేంద్రంలోకి తీసుకువెళ్లి వద్దని ఎస్ఐ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో అందరూ ఓటు వేసి జిల్లాలోనే ఇల్లంతకుంట మండలం ఆదర్శంగా ఉండాలని ఎస్సై కోరారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ ఒక ప్రకటనలో సూచించారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా 144 కోడ్ అమలులో ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద ఎవరూ గుమిగూడి ఉండవద్దని, సెల్‌పోన్స్ పోలింగ్ స్టేషన్ లోపలికి అనుమతి లేదని, ఓటర్స్ దీన్ని గుర్తించి ఎవరూ కూడా సెల్‌ఫోన్స్ తీసుకు రావద్దని, పోలింగ్ స్టేషన్‌లోపలికి వాహనాలు తీసుకొని రాకూడదని, పోలింగ్ స్టేషన్ చుట్టూ పక్కల ఇండ్లలో ఎన్నికల రోజు కొత్త వ్యక్తులు, తెలిసిన వారని ఉండనివ్వద్దని, ఎన్నికల నియమావళి విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినట్లయితే చట్ట ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు.

## కరెంట్ షాక్‌తో మృతికి కారణమైన ఇద్దరికి రిమాండ్

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలంలో కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతికి కారణమైన ఇద్దరికి రిమాండ్ విధించినట్లు ఎల్లారెడ్డిపేట సర్కిల్ సిఐ బి.శ్రీనివాస్ తెలిపారు. కరెంట్ షాక్ వల్ల చనిపోయే ప్రమాదం ఉందని తెలిసి కూడా మృతుడు ముత్యాల బాలకృష్ణను చేపలు పట్టడానికి మానేరు వాగులోకి తీసుకెళ్లి కరెంట్ షాక్‌తో చేపలు పట్టగా బాలకృష్ణ మరణానికి కారణం అయినందున మండలంలోని సింగారం గ్రామానికి చెందిన గుమ్మడి శంకర్, పూటకుల సుధీర్‌ను అరెస్ట్ చేసి, సిరిసిల్ల కోర్టుకు రిమాండ్ తరలించగా, కోర్టు నేరస్తుల ఇద్దరికీ జ్యూడిషయల్ రిమాండ్ విధించి, కరీంనగర్ జైలుకు పంపించడం జరిగిందని సిఐ పేర్కొన్నారు.

# పోలింగ్ కోసం నిరంతరంగా విద్యుత్ సరఫరా

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
ఈ నెల 13వ తేదిన పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా 12,13 తేదిలలో ఎక్కడ కూడా, రెప్పపాటు కాలం విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సిజిఎం చౌహన్, ఎస్ఈ గంగాధర్ ఆధేశించినట్లు జమ్మికుంట పట్టణ ఏఈ సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని పట్టణ, గ్రామాలలో అన్ని పోలింగ్ స్టేషన్‌లలో నిరంతర విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ అంశంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో జమ్మికుంట పట్టణ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సిజిఎం చౌహన్, ఎస్ఈ గంగాధర్, డిఈఈ లక్ష్మారెడ్డి, ఎడిఈ రాజేందర్, జమ్మికుంట, అర్బన్, రూరల్, వీణవంక, చల్లూర్, ఇల్లందకుంట మండలాల విద్యుత్ అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.



## మాలాధారణతో మానసిక ప్రశాంతత

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
మాలాధారణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదచార్యులు అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్థ మండల దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 500 మంది హనుమాన్ భక్తులకు ఆంజనేయ స్వామి మలాధారణ అర్చకులు సముద్రాల ప్రసాదచార్యుల చేతుల మీదుగా వేసుకున్నారు. భక్తులు నియమ, నిష్టలతో కఠోరమైన దీక్షను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో



అర్చకులు భాచి, శ్రీమన్నారాయణ చార్యులు, కమిటి సభ్యులు పెంట రాజేందర్, మామిడి అయిలన్న, మహేందర్, ప్రకాష్, రాజు, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూళ్ళల్లో ఇంటర్ ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. మే 25వ తేది వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. కమలాపూర్ మండలంలోని మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈనెల 25వ తేది లోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోగలరన్నారు. కోర్సెస్ ఎంపిసి 40 సీట్లు, బైపిసి 40 సీట్లు, సీఈసీ 40 సీట్లు కు గాను దరఖాస్తు చేసుకోగలరని అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సెలక్షన్,




మెరిట్ ను ఆధారం చేసుకోని కమలాపూర్ మండల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు

# ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్

**ఇల్లంతకుంట, మే 11, ప్రభాతవార్త :**
శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చరనయలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం రోజున సాయంత్రం 6 గంటలకు ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నెల 13న జరగనున్నపార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ రహీంఖాన్పేటను సందర్శించి ప్రజలకు ఎన్నికల నిబంధనల గురించి వివరిస్తూ శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది కాబట్టి ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండకూడదని ఎస్పీ అన్నారు. సోషల మీడియా వేదికగా విద్వేషపూరిత రెచ్చగొట్టే సందేశాలు పంపుతూ శాంతి



భద్రతలకు విఘాతం కల్పిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి సైలెంట్ పీరియడ్ మొదలవుతుంది కావున రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు గుర్తులు ప్లకార్డులు ధరించవద్దని ప్రదర్శించవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి ప్రచారానికి వచ్చిన నాయకులు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై ఎల్ రాజు గౌడ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## టికాలు వందశాతం పూర్తి చేయాలి

**మహబూబాబాద్,మే11,ప్రభాతవార్త**
అప్పుడే పుట్టిన శిశువు నుండి 5సంవత్సరాల లోపు పిల్లందరికి టికాలు వేయించి జిల్లాలో వందశాతం పూర్తి అయ్యేలా కృషిచేయాలని డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ అంబరీష అన్నారు. శనివారం అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ పరిధిలోని కృష్ణకాలనీ, ఇందిర నగర్ కాలనీలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి రికార్డులను, రిజిస్టర్‌లను క్షున్నంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా ఆరోగ్య కేంద్రాల్లో 12వారాల లోపు గర్భిణీ స్త్రీలందరిని నమోదు చేయాలని, ప్రసవాలు గవర్నమెంట్ హాస్పిటల్‌లో అయ్యే విధంగా అవగాహన కల్పించాలని, సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రొత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నర్మద, సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు అశ్విని, భవిత, లలిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హుజూరాబాద్ వార్త

## మండల అప్పిలేట్ అధికారిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన వడ్డేపల్లి రాజగోపాల్ తాను మార్చి 21, 2024 సంవత్సరంలో కొనుగోలు చేసిన గృహంకు సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా దాంతో పాటు అదే గ్రామంలోని 2 - 92, 2-92/1 యొక్క విస్తీర్ణం కొరకు దరఖాస్తు చేసుకోగా స్పష్టమైన సమాచారం ఇవ్వలేనందున, తిరిగి ఏప్రిల్ 25, 2024 న అప్పిలేట్ అధికారికి సమాచార చట్టం ద్వారా దరఖాస్తు చేసుకోగా ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వనందున జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినందున శనివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలిపారు.

## హమాలీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్‌ల పంపిణీ

**జూలపల్లి,ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో శనివారం రోజున రెండు ఐకెపి సెంటర్లు హమాలీ కూలీలకు,రైతులకు మజ్జిగ ప్యాకెట్లు అందించిన ఎస్సి సెల్ మండల అధ్యక్షులు సంకెళ్ళ లక్ష్మీ నరసయ్య, వార్డ్ సభ్యులు కంకణాల వెంకటేష్,ఈ కార్యక్రమంలో తొగరు నరేష్,నల్లల నరేష్,కల్లేపల్లి లింగయ్య,ఉమేందర్,గజ్జల సతీష్,గుర్రం చంద్రయ్య,తొగరు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**వరంగల్ కలెక్టరేట్, మే 11, ప్రభాతవార్త :**
పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలసి విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ...వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, ఓటర్స్ వివరాలు, పోలింగ్ స్టేషన్‌స లొకేషన్‌స, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ఈవీఎం కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పిఓ, ఓపిఓ, వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హోమ్ వోటింగ్ నిర్వహణ, సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్, సిసి టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రెసెప్షన్, కౌంటింగ్ సెంటర్స్, పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు తదితర అంశాల పూర్తి సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య వివరించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. . ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 98.29 శాతం ఓటర్స్‌కు అందించామన్నారు. వరంగల్ పశ్చిమ, పరికాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించినవి ఏనుమాముల మార్కెట్ యార్డులో,స్టేషన్ఘన్పూర్, పాలకుర్తి భూపాలపల్లి, అసెంబ్లీ సెంటిమెంట్లకు సంబంధించినవి ఆయా సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ల నుండి, ప్రణాళిక బద్ధంగా 12న మధ్యాహ్నం నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేలా పక్కా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏడు సెగ్మెంట్లలో పోలింగ్ అనంతరం ఏడు సెగ్మెంట్లలోని ఈవీఎంలను ఏనుమాములలో గోడౌన్‌లలో భద్రపరచడం జరుగుతుందని, అభ్యర్థులు పరిశీలించుకో వచ్చని అన్నారు.